మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ   ఎడిటర్ : నంద కిషోర్   సంపుటి : 08   సంచిక : 72   ఆదివారం   17 - 08 - 2025

## దేశానికి భద్రతా కవచం..



3

# ఘనంగా శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు

- ఆయన ఆరాధ్యదైవం
- ఇలాంటి పర్వదినాలను అందరూ ఆనందంగా జరుపుకోవాలి
- ఆచార,సాంప్రదాయాలను భావితరాలకు చాటి చెప్పాలి
- భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర





(మన గళం,కర్నూలు కలెక్టరేట్) : నగరంలో శనివారం శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. స్థానిక రెడ్ క్రాస్ భవనం నుంచి కోలాటాలు,తప్పెట్లతో శ్రీకృష్ణ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కర్నూలు నగరం కలెక్టరేట్ నుండి నంద్యాల చెక్పోస్ట్ శ్రీకృష్ణుని ఆలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.. మన ప్రపంచ గురువు, ప్రపంచ పరమాత్ముడు అయినటువంటి శ్రీకృష్ణ జయంతి ఉత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, శ్రీకృష్ణుని భజన పాటలతో, కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.. ఈ ర్యాలీలో యాదవ ప్రముఖులు, హిందూ బంధువులు మొదలగు వారందరూ పాల్గొనడం జరిగింది. తదనంతరం ఉట్టి కార్యక్రమము మరియు యాదవుల సమావేశము నిర్వహించడం జరిగినది... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదవ ప్రముఖులు డాక్టర్ బాల మద్దయ్య యాదవ్, , లక్కీ టు రాం పుల్లయ్య యాదవ్, నరసింహులు యాదవ్, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్ , ఆదర్శ విద్యాసంస్థల అధినేత, డాక్టర్ హరికిషన్ యాదవ్, యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయ్యన్న యాదవ్, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర,బిజెపి నాయకులు శ్రీరామ్ యాదవ్, నాగరాజు యాదవ్, మద్దిలేటి యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, టిడిపి నాయకులు ప్రభాకర్ యాదవ్, ఎం వి ఎన్ రాజు యాదవ్ యాదవ్,



విజయలక్ష్మి యాదవ్, మరియు ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు జేవీ కృష్ణయ్య యాదవ్,సభ్యులు శేఖర్ యాదవ్ ,నాగేశ్వరావు యాదవ్ ,తిక్కన యాదవ్, శ్రీధర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ , మరియు యాదవ నాయకులు వరుణ్ యాదవ్, రెడ్ క్రాస్ శ్రీనివాసులు యాదవ్ , ఓంకార్ యాదవ్, వార్డెన్ రాముడు యాదవ్, రాము యాదవ్ , రవి ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం



- 257 మంది మృతి.. భారీగా ఆస్తి నష్టం

మన గళం : హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. క్లౌడ్‌బరస్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం.. రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 257 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్‌లు,

2

## నాగాలాండ్ గవర్నర్ కన్నుమూత



మన గళం : నాగాలాండ్ గవర్నర్, బీజేపీ మాజీ ఎంపీ ఎల్. గణేశన్ (80) నిన్న సాయంత్రం కన్నుమూశారు. ఈ నెల 8న చెన్నైలోని తన నివాసంలో కుప్పకూలడంతో గణేశన్ తలకు గాయమై ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. వైద్యులు అప్పటి నుంచి ఆయనకు ఐసీయూలో చికిత్స అందించారు. ఆయన అంత్యక్రియలు నేడు (శనివారం) నిర్వహించనున్నారు. గణేశన్ భౌతికకాయాన్ని రాజకీయ నాయకులు, బంధువుల సందర్శనార్థం ఈ రోజు ఉదయం ఆయన నివాసంలో ఉంచుతారు. తంజావూరులో 1945 ఫిబ్రవరి 16న జన్మించిన గణేశన్ చిన్న వయసులోనే ఆర్ఎస్ఎస్ భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఆయన తండ్రి, సోదరులకు కూడా ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉండటంతో 1970లో గణేశన్ పూర్తి స్థాయి ప్రచారక్‌గా మారారు. దాదాపు రెండు దశాబ్దాల పాటు మధురై తదితర ప్రాంతాల్లో సంఘ్‌లో సేవలందించి, 1991లో బీజేపీలో చేరి తమిళనాడు పార్టీ శాఖ సంస్థాగత కార్యదర్శిగా సేవలందించారు. తమిళనాట బీజేపీ

2

# చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది





- రాష్ట్ర మంత్రి టి.జి భరత్
- కర్నూలు మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- రాష్ట్రంలో పేరొందేలా మార్కెట్ యార్డును తీర్చిదిద్దాలి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్



(మన గళం,కర్నూలు మార్కెట్ యార్డ్) : సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా మార్కెట్ యార్డు సెక్రటరీ విజయలక్ష్మి.. ఛైర్మన్‌గా గోల్కొండ అజ్మత్ బీతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత వైస్ ఛైర్మన్ శేషగిరి శెట్టి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

2

# బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి..రాజకీయం తెలీదు

- విజయ పాల డైరీలో అవకతవకలు ఆధారాలతో సహా బయటపెట్టేందుకు..సిద్ధం
- లిక్కర్ స్కాంలో బలవంతంగా ఎవరినీ అరెస్టు చేయలేదు
- వైకాపా పాలనకు,కూటమి పాలనకు...ఎంతో వ్యత్యాసముంది
- పాత్రికేయుల సమావేశంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



(మన గళం,కర్నూలు లీగల్) : వైకాపా నేత బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి రాజకీయాలంటే ఏంటో తెలియదని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. ఆయన రాజకీయమంటే ఏంటో నేర్చుకోవాలని, రీల్ ప్రపంచం నుంచి రియల్ ప్రపంచంలోకి ఆయన రావాలని ఆమె సూచించారు. నగరంలోని స్థానిక మహిళా సబ్ జైల్ వెలుపల ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ

2

## మెత్తబడిన ట్రంప్.. ఆంక్షలు ఉండకపోవచ్చని సంకేతం



2

మొదటి పేజీ తరువాయి

# భారీ వర్షాలకు హిమాచల్ అతలాకుతలం

ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 133 మంది మరణించగా, రోడ్డు ప్రమాదాల్లో 124 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. ఈ జిల్లాలో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 26 మంది మరణించారు. ఆ తర్వాత కాంగ్రాలో 28 మంది, చంబాలో 10 మంది, కులులో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బిలాస్‌పూర్, కిన్నౌర్, సిమ్లా, సిర్మౌర్, సోలన్, లాహౌత్-స్పితి, హమీర్‌పూర్, ఉనాలో కూడా మరణాలు సంభవించాయి. రోడ్డు ప్రమాదాల కారణంగా మండి (21), చంబా (20), సిమ్లా (15), కాంగ్రా (12), కిన్నౌర్‌లో 12 మరణాలు సంభవించాయి. ఇక ఇప్పటి వరకూ 331 మంది గాయపడ్డారు. ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం కూడా సంభవించింది. రోడ్డు, విద్యుత్ లైన్లు, నీటి సరఫరా పథకాలు వంటి ప్రజా మౌలిక సదుపాయాలూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. రూ.లక్షలు విలువ చేసే పంటలు నీటిపాలయ్యాయి. కొండచరియలు విరిగిపడటం, వరదలకు రోడ్లు కొట్టుకుపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు సహా 455 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు జిల్లాలో 73 రోడ్లు మూసివేశారు. ఆ తర్వాత మండిలో 58, సిమ్లాలో 58 రోడ్లను అధికారులు మూసివేశారు. విద్యుత్ సరఫరా కూడా పూర్తిగా దెబ్బతిన్నది. కులులో 145, సిమ్లాలో 63 సహా మొత్తం 681 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 182 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన ప్రయాణాలను నివారించాలని, వాతావరణ శాఖ అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# నాగాలాండ్ గవర్నర్ కన్నుమూత

బలోపేతానికి కృషి చేసిన ఆయన ఆ తర్వాత జాతీయ స్థాయిలో వివిధ హోదాల్లో పని చేశారు. 2006 నుంచి 2009 మధ్య కాలంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 2016లో మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2021 ఆగస్టులో మణిపూర్ గవర్నర్‌గా నియమితులయ్యారు. 2023లో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు నిర్వహించారు. గాలాండ్ గవర్నర్ గణేశన్ మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా పలువురు ప్రముఖులు విచారం వ్యక్తం చేశారు. దేశానికి సేవలందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన జాతీయవాదిగా ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమిళనాడులో పార్టీ బలోపేతానికి ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారని మోదీ కొనియాడారు.



మొదటి పేజీ తరువాయి

# చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

మొదటి పేజీ తరువాయి

అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. తనను నమ్ముకున్న క్యాడర్‌కు తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. టిడిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ తన గెలుపు కోసం కృషి చేశారన్నారు. ఆయనకు ఇచ్చిన మాట ప్రకారం అజ్మద్ బీ కి ఛైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు. అన్నీ కలిసి రావడం వల్ల ఈ కొత్త కమిటీ ఏర్పడిందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన సమయంలో ఎంత ఆనందం కలిగిందో.. ఈ ఛైర్మన్ పదవి వీరికి రావడం వల్ల అంతే సంతోషంగా ఉందని మంత్రి చెప్పారు. కొత్త కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలియజేసి.. మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన కోరారు. గతంలో ఈ ఛైర్మన్, వైస్ ఛైర్మన్, డైరెక్టర్ల పోస్టులు డబ్బులకు అమ్ముకునే వారన్నారు. తన దగ్గర అలాంటివి ఉండవన్నారు. కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కర్నూలు ప్రజలకు సేవ చేసేందుకు తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. తమను ముస్లింలకు దూరం చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతారన్నారు. తాము మాత్రం కుల, మత బేధాలు లేకుండా అందరినీ ఒకేలా చూస్తామన్నారు. ఇందుకు నిదర్శనమే ముస్లిం అయిన అజ్మద్ బీకి ఛైర్మన్ పదవి రావడం అన్నారు. ప్రజలు ఇది గుర్తుంచుకోవాలని మంత్రి చెప్పారు. తమ ప్రభుత్వం ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధిని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు ఇలాగే కొనసాగితే ప్రజలు కోరుకున్నవన్నీ నెరవేర్చుతామన్నారు. చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ ఇంకెక్కడా దొరకరని చెప్పారు. చంద్రబాబు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని తెలిపారు. ఇక ప్రతిపక్ష పార్టీ నాయకులకు ఎలా మాట్లాడాలో ఇప్పటికీ తెలిసిరాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వయస్సును ఉద్దేశించి చేస్తున్న వ్యాఖ్యలు ఎంతో బాధాకరమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు భారీగా పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్ కంపెనీ రూ.1600 కోట్లతో పెట్టుబడులు పెడుతోందన్నారు. ఇప్పటికే ఉన్న జైరాజ్ ఇస్పాట్ స్టీల్ ఫ్యాక్టరీ కూడా తమ వ్యాపారాన్ని విస్తరించబోతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు తప్పకుండా ఇక్కడ ఉద్యోగావకాశాలు దక్కుతాయని మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆదోని మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ ఆకెపోగు ప్రభాకర్, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, జనసేన నాయకులు అర్షద్, బీజేపీ నాయకులు సూర్య, టిడిపి మైనారిటీ సిటీ ప్రెసిడెంట్ హమీద్, కార్పొరేటర్లు, బూత్ ఇంచార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# బైరెడ్డి సిద్ధార్థ్ రెడ్డికి..రాజకీయం తెలీదు

మొదటి పేజీ తరువాయి

విజయ పాల డైరీలో ఎన్నో అవకతవకలు జరిగాయన్నారు. వాటిని ఆధారాలతో సహా బయటపెట్టేందుకు తాము సిద్ధమన్నారు. లిక్కర్ స్కాంలో తమ ప్రభుత్వం ఎవ్వరినీ బలవంతంగా అరెస్టు చేయలేదన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో పలు తప్పుడు కేసులు బనాయించారని, తాము పడిన కష్టాలు మరచిపోమన్నారు. తమను నమ్ముకున్న నేతలను,కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. పులివెందుల విజయం తమ పాలనకు, వైకాపా ప్రభుత్వ పాలనకు వ్యత్యాసముందని నిరూపించిందన్నారు. ప్రజలు తమను నమ్మారు కాబట్టే..విజయం వరించిందన్నారు. ఓటమి పాలైన వారెన్ని మాటలైనా చెబుతారని, నంద్యాల ఉప ఎన్నికల్లో సైతం చంద్రబాబును ఉరి తీయాలన్నారన్నారు. అస్సలు వచ్చే ఎన్నికలకు మీరు, మీ పార్టీ ఉంటారో, లేదో చూడాలని ఆమె చెప్పారు.

# మెత్తబడిన ట్రంప్.. ఆంక్షలు ఉండకపోవచ్చని సంకేతం

- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ఊరట
- భారత్ ఇప్పుడు రష్యాకు కీలక ఆయిల్ క్లయింట్ కాదన్న ట్రంప్
- సెకండరీ టారిఫ్‌లు విధించకపోవచ్చని సంకేతాలు
- అమెరికా నుంచి భారీగా చమురు, గ్యాస్ కొంటున్న భారత్

మొదటి పేజీ తరువాయి

మన గళం, రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు. రష్యా ఇప్పటికే భారత్ రూపంలో ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. పుతిన్‌తో భేటీ కోసం అలాస్కా పర్యటనకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ఫాక్స్ న్యూస్‌తో ట్రంప్ మాట్లాడారు. "పుతిన్ ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయారు. అదే భారత్. ఆ దేశం సుమారు 40 శాతం చమురును కొనుగోలు చేసేది" అని ఆయన అన్నారు. "ఒకవేళ నేను సెకండరీ టారిఫ్‌లు విధించాల్సి వస్తే, అది వారికి చాలా నష్టం కలిగిస్తుంది. అవసరమైతే నేను ఆ పని చేస్తాను. బహుశా ఆ అవసరం రాకపోవచ్చు" అని ట్రంప్ వివరించారు. వాస్తవానికి, ఆగస్టు 27 నుంచి భారత్‌పై 25 శాతం సెకండరీ టారిఫ్‌లు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అలాస్కాలో ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు సఫలం కాకపోతే భారత్‌పై ఆంక్షలు మరింత పెరగవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా ఈ వారం మొదట్లో హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

మరోవైపు, భారత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. అమెరికా నుంచి చమురు, గ్యాస్ కొనుగోళ్లను గణనీయంగా పెంచింది. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ మధ్య అమెరికా నుంచి భారత్ చమురు, గ్యాస్ దిగుమతులు 51 శాతం పెరిగాయి. అలాగే, 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికా నుంచి ఎల్‌ఎన్‌జీ దిగుమతులు 2.46 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇది గతేడాది 1.41 బిలియన్ డాలర్లుగా ఉంది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించడం ట్రంప్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి కావడంతో భారత్ చర్యలు సానుకూల ప్రభావం చూపుతున్నట్లు కనిపిస్తోంది. ఈ ఆంక్షల ప్రతిపాదన అన్యాయమని భారత ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసింది. తమ దేశ ఆర్థిక భద్రత, జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పింది. అమెరికాతో వాణిజ్య లోటును తగ్గించేందుకు 2025 నాటికి ఇంధన దిగుమతులను 25 బిలియన్ డాలర్లకు పెంచుతామని ప్రధాని నరేంద్ర మోదీ గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చారు.

# పనిచేయని మరో 7 గేట్లు..



మన గళం, బెంగళూరు: కర్ణాటక హొస్పేటలోని తుంగభద్ర జలాశయం మరోసారి ప్రమాదపుటంచున నిలిచింది. గతేడాది ఇదే నెలలో వరద ఉధృతికి 19వ గేటు కొట్టుకోపోయిన విషయం తెలిసిందే. దీంతో దానిని స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసి తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. తాజాగా జలాశయంలోని మొత్తం 33 గేట్లలో మరో ఏడు గేట్లు పనిచేయడం లేదని తేలింది. దీంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డ్యామ్ భద్రతపై సర్వత్రా ఆందోళన నెలకొన్నది. గతేడాది ఆగస్టు 10న వచ్చిన వరదలకు డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోయింది. దీంతో కన్నయ్యనాయుడు సలహాతో స్టాప్‌లాగ్‌లను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కొత్తగేటు తయారు చేసినప్పటికీ ఈ ఏడాది ముందస్తు వరదలతో ఆ గేటును అమర్చలేకపోయారు. కాగా, జలాశయానికి ఉన్న మొత్తం గేట్ల కాలపరిమితి దాటిపోయిందని, అన్నిటినీ మార్చాల్సిందేనని ఆయన సూచించారు. వచ్చే ఏడాది జూన్‌లోగా మొత్తం 33 గేట్లను మార్చాలన్న ఉద్దేశంతో జలాశయం సమీపంలోని గదగలో గేట్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నాయి. అయితే మరో ఏడు గేట్లు (4, 11, 18, 20, 24, 27, 28) ప్రమాదంలో ఉన్నాయని అధికారులు గుర్తించారు. దీంతో ఎంత వరద వచ్చినా వాటిని మాత్రం ఎత్తకూడదని ఇంజినీర్లు నిర్ణయించినట్లు తెలుస్తున్నది. 4వ గేటునూ ఓ అడుగుదాకా ఎత్తవచ్చు, తరువాత అదీ మొరాయించే అవకాశం ఉందని తెలిసింది. ప్రస్తుతం జలాశయానికి 23 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతున్నది. మూడు గేట్లను మాత్రమే పైకెత్తి 9 వేల క్యూసెక్కుల నీటిని నదికి విడుదల చేస్తున్నారు. మిగిలిన వరదను కాలువలకు వదులుతున్నారు.

# దేశానికి భద్రతా కవచం..



మన గళం, శ్రీకృష్ణుడి స్ఫూర్తితో దేశానికి సదర్శన చక్ర భద్రతా కవచాన్ని ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించారు. 2035 నాటికల్లా ఈ భద్రతా కవచం పనిచేయడం ప్రారంభిస్తుందని, దేశాన్ని శత్రుదుర్భేధ్యంగా మారుస్తామని ప్రకటించారు. ఈ సుదర్శన చక్రం అనేది దీర్ఘ-శ్రేణి రాడార్లు, ఉపగ్రహాల నుంచి నిఘా ఇన్‌పుట్‌లు, విమానాలు, యూఏవీలు, దీర్ఘ-శ్రేణి ఇంటర్‌సెప్టర్ క్షిపణుల సంక్లిష్ట కలయిక. మన దేశం వైపు ప్రత్యర్థుల నుంచి వచ్చే వైమానిక ముప్పు దేన్నైనా తటస్థీకరించగలదు. ఈ సుదర్శన చక్రం భారతదేశ గగనతలాన్ని శత్రు క్షిపణులు, డ్రోన్‌లు, రాకెట్ల నుంచి రక్షిస్తుంది. అదే సమయంలో ఆ దాడికి ప్రతీకారం కూడా తీర్చుకుంటుంది. శత్రువుపైకి మిసైళ్లను సంధిస్తుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, సాయుధ డ్రోన్‌లను సుదర్శన చక్రం భారీగా ధ్వంసం చేసింది. ఇలాంటి భద్రతా కవచాలను దేశంలోని ప్రధాన ప్రాంతాలన్నింటిలో ఏర్పాటు చేయబోతున్నారు. కొన్ని నెలల క్రితం ఇరాన్ ప్రయోగించిన 500 బాలిస్టిక్ క్షిపణులలో 498ని ఇజ్రాయెల్ ఈ తరహా వ్యవస్థ ద్వారానే న్యూట్రలైజ్ చేయగలిగింది. భారతదేశం ఇప్పటికే అధునాతన రాడార్ సామర్థ్యాన్ని నిర్మించుకుంది. అయితే వివిధ శ్రేణులు, విభిన్న ఎత్తుల నుంచి వచ్చే క్షిపణులను ఎదుర్కోవడానికి బహుళ శ్రేణి ఇంటర్‌సెప్టర్‌లను అభివృద్ధి చేసుకోవాలి. మిషన్ సుదర్శన్ చక్ర కేవలం రక్షణకు మాత్రమే పరిమితం కాకుండా తిరిగి దాడి చేసే సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంది. అయితే శత్రు దేశ టార్గెట్‌లను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించే స్వల్ప, మధ్యస్థ, దీర్ఘ శ్రేణి బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను అభివృద్ధి చేస్తోంది. సముద్రం, భూమి నుంచి శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకోవడానికి భారత నావికాదళానికి దీర్ఘ శ్రేణి క్షిపణులు కూడా అవసరం.

మా కలం.. మీ గళం..
మనగళం
దిన పత్రిక

## సర్దార్ గౌతు లచ్చన్న సేవలు మరువలేనివి

– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు సిటీ : స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అణగారిన వర్గాలకోసం చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, వివిధ సంఘాల ప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమం లో కీలకంగా వ్యవహరించిన సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. 1909 ఆగస్టు 16న శ్రీకాకుళం లోని బారువలో ఓ పేద కల్లుగీత కార్మిక కుటుంబంలో ఆయన జన్మించిన సర్దార్ గౌతులచ్చన్న మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపుతో స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు.. గౌతు లచ్చన్న అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారన్నారు. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని, ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రిగా ప్రజలకు సేవలందించారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ప్రసూన, గౌడ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్, టీడీపీ బీసీ సెల్ స్టేట్ సెక్రటరీ కాసాని మహేష్ గౌడ్, నాయకులు రవి శంకర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గౌడ్, శేఖర్ గౌడ్,మల్లికార్జున గౌడ్, గౌడ్ సేన సంఘం నాయకులు,బీసీ సంఘం నాయకులు, రాంబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి మారుపేరు 'కోట్ల'

మనగళం, కర్నూలు సిటీ : నీతి, నిజాయితీకి మారుపేరు దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్సీ, మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం సుధాకర్ బాబు కొనియాడారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం విజయ భాస్కర రెడ్డి గారి 105 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయ భాస్కర రెడ్డి కాంస్య విగ్రహానికి, జిల్లా పార్టీ కార్యాలయంలో కోట్ల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ప్రగతి పథంలో ఎన్నో మైలురాళ్లు సాధించి, పల్లె పల్లెకు తాగునీరు– సాగునీరు అందించడమే కాకుండా రోడ్లు, గృహాలు, విద్య, వైద్య, ఆరోగ్యం సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి రైతులకు భూమి హక్కు పత్రములను ఇచ్చిన ముఖ్యమంత్రి భారతదేశంలో కోట్ల విజయభాస్కరరెడ్డి గారు మొదటి వ్యక్తి అని తెలిపారు. పేదలకు రూ.1.90 పైసలకే కిలో బియ్యం పథకం, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశపెట్టిన ఘనత కోట్లకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాక్రిష్ణ , ఐఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమన్, ఎస్సీ సెల్ మాజీ చైర్మన్ ఈ లాజరస్, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శులు షేక్ రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఐఎన్ టీయూసీ సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, నాయకులు బి సుబ్రమణ్యం, అబ్దుల్ హై, జోసఫ్ నోయెల్, ఎన్ సుంకన్న కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



మనగళం, కర్నూలు సిటీ : గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో కర్నూలు సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు కార్యసిద్ధి ఆంజనేయస్వామికి శ్రావణమాసం శనివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రాతకాలంలో అభిషేకం, అర్చనలు విశేషంగా నిర్వహించారు. అనంతరం మన్యు సూక్తంతో హెూమం నిర్వహించడం జరిగినది. తరలివచ్చిన భక్తులు ఆంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే అర్జీలు సమర్పించిన బాధితులు పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చని సూచించారు.




## 24న గిరిజన సలహా మండలి సభ్యుడు వెంకటపతి సన్మాన సభ

మనగళం, కర్నూలు సిటీ : ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎస్ఎఫ్ ) ఆధ్వర్యంలో ఈ నెల 24 న ఆదివారం కర్నూలు గిరిజన భవనం నందు గిరిజన సలహా మండలి సభ్యుడు వెంకటపతికి సన్మాన సభను నిర్వహించడం జరుగుతుందని టిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సామాన్య ఎరుకలి కులానికి చెందిన వెంకటపతిని గిరిజన సలహా మండలి సభ్యుడి గా నియమించడం గర్వకారణం అని అన్నారు. ఈ సన్మాన సభలో ప్రతి గిరిజనుడు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామరాజు, కార్యదర్శి వెంకటేష్, నాయకులు కరివేపాకు రామకృష్ణ, రామాంజినేయులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



## నాగేశ్వరరావుకు సన్మానం

మనగళం, కర్నూలు సిటీ :ఆల్ ఇండియా ప్రభుత్వ డ్రైవర్ల జాతీయ అధ్యక్షునిగా ఎన్నికైన మన జిల్లా వాసి వై నాగేశ్వరరావును శనివారం ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘ భవనంలో ఘనంగా సన్మానించారు. డ్రైవర్లు, విశ్రాంత డ్రైవర్లు ఆయనకు పూలమాలలు వేసి సత్కరించారు. డ్రైవర్లుకు నాగేశ్వరరావు చేస్తున్న సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో సంఘం మాజీ సెక్రెటరీ అహమ్మద్ హుస్సేన్, ఎస్ఎంఎస్ దాస్, మాజీ అసోసియేట్ ప్రెసిడెంట్ సామెల్, బాలకృష్ణుడు, మాజీ నంద్యాల అధ్యక్షుడు కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రేపు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసనలు

మనగళం, కర్నూలు సిటీ : ట్రంప్, మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ ఆగస్టు 18న (సోమవారం) ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ, మండల కేంద్రాలలో చేపట్టే నిరసనలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం, జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకొన్న ఒప్పందం, విదేశీ విధానాల వలన భారతదేశం ఆర్థిక వ్యవస్థ పతనము అవుతుందని, 70% వ్యవసాయం మీద ఆధారపడ్డ రైతులు, వ్యవసాయ కూలీలు పండించుకున్న పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రేడ్ అగ్రిమెంట్ విరమించాలి, మద్దతు ధరల చట్టం చేయాలి, రుణాల రద్దు చేయాలి, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు ఏర్పాటను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో గోపూజ



మనగళం, కర్నూలు సిటీ : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో గోపూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ఎంతో ప్రీతికరమైన గోవులను పూజిస్తే శ్రీకృష్ణుడి అనుగ్రహానికి పాత్రులవుతారు అనే విశ్వాసంతో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఈ కార్యక్రమాలు నిర్వహించామని ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం, గోశాల, ఆదోని మండలం, సలకలకొండ గ్రామంలోని శ్రీకృష్ణ మందిరం, నంద్యాల పట్టణం, పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం, కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు. కార్యక్రమాలలో స్థానిక ఆలయ నిర్వహకులు గోశాలల నిర్వహకులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యం



మనగళం, కర్నూలు క్రైం : రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ మేరకు శనివారం పోలీసులు ఎక్కడికక్కడ వాహనాలను తనిఖీలు చేస్తూ ప్రజలకు సూచనలు చేస్తున్నారు. వాహనచోదకులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని సూచిస్తున్నారు పోలీసులు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని వివరిస్తున్నారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.



## భూమా, శోభా నాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్..ఔదార్యం

- మహిళా సబ్ జైల్ లో ఖైదీలకు 2 టివిలు,ఆర్.ఓ.ప్లాంట్...ఏర్పాటు
- సబ్ జైల్ ను సందర్శించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ




(మన గళం,కర్నూలు లీగల్ ) : కర్నూలు మహిళా సబ్ జైల్ ను ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిల ప్రియ సందర్శించారు. శనివారం ఆ ఉప కారాగారానికి వచ్చిన ఆమె మహిళా ఖైదీలకు 2 టివిలు,1 ఆర్.ఓ.ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలను అందజేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమా,శోభ నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున మినరల్ వాటర్ ప్లాంట్,సిబ్బందికి కావాల్సిన వాటిని డొనేట్ చేశామన్నారు. గత ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి, ఇదే జైల్లో తనను ఉంచారన్నారు. ఏడాది బిడ్డ,తన భర్తకు దూరంగా ఉంటూ..దుర్భర పరిస్థితులను తాను అనుభవించామన్నారు. ఆ రోజులను తానెన్నడూ మరచిపోనన్నారు.

## వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా పీయమ్ విశ్వకర్మ కిట్ల పంపిణీ



మనగళం, కోడుమూరు : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండల బీజేపీ కార్యాలయంలో శనివారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా పీయమ్ విశ్వకర్మ కిట్లను నియోజకర్గ ఇన్ చార్జ్ వేల్పులగోపాల్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానిగా వాజ్ పేయి అవినీతి లేని, నైతిక విలువలతో కూడిన ఆదర్శనీయమైన సేవలు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీజేపీ కోడుమూరు రూరల్ మండల అధ్యక్షుడు బెస్తఈరన్న, గంగాధర్, యస్ యన్ రసూల్, జనార్ధన్ గౌడ్, మహేష్ గౌడ్, రమణమ్మ, సుజాత, విజయ్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శించుకున్న జస్టిస్ శ్రీ గుణరంజన్ గారు

మనగళం శ్రీశైలం : జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీ మల్లికార్జున స్వామిని అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన భ్రమరాంబ దేవిని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జ్ శ్రీ గుణరంజన్ గారు వారి వీరిని వేద పండితులతో ఈవో శ్రీనివాసరావు గారు ఆహ్వానించి జరిగినది శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు అనంతరం శాలువా బహుకరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఫోటో అందించడం జరిగినది



# సిపిఐ నాయకులకు ఘనంగా సన్మానం



మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలో ఎ ఐ టి యు సి కార్యాలయంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకుల సమావేశం విశ్వనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హమాలీ కార్మికుడుగా, ఎఐటియుసి అధ్యక్షులుగా సిపిఐ మండల కార్యదర్శి గా ఎదిగిన రాజు ను, అదేవిదంగా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘము నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ ను హమాలీ కార్మికులు దుశ్శలువతో, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఎఐటియుసి నాయకులు చిన్నరాముడు, బజారి, సుంకన్న, వెంకటేష్ లు మాట్లాడుతూ ఈ నాయకులు నిర్మనాత్మాకంగా ఎదిగారని,ప్రజా పోరాట కార్యక్రమాలను సాగించడం, కమ్యూనిస్ట్ ఉద్యమాలవైపు యువత మిల్లించడంలో నిరంతరం పనిచేయడాన్ని జిల్లా నాయకత్వం గుర్తించిదన్నారు, ఈ నెల 9,10,11 న జరిగిన సిపిఐ 24 వ కర్నూలు జిల్లా మహాసభలల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి గా గిడ్డయ్యను మూడోసారి ఎన్నుకోవడం,సహాయ కార్యదర్శి గా మున్నెప్ప, నక్కి లెనిన్ లను, అదేవిదంగా కోడుమూరు మండల కార్యదర్శి రాజును, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, బికెఎంయు నియోజకవర్గ కార్యదర్శి శేషుకుమార్ ను జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. వీరి సమన్వయంలో పార్టీ నియోజకవర్గం లో మరింత ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ కార్మికులు వెంకటేశ్వర్లు, శివుడు, రవి, వెంకటస్వామి, మద్ది, అనిల్,కృష్ణ, కోటకొండ మద్దిలేటి, సుంకన్న, వెంకటప్ప,సాయి, నాగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

- సెవెన్ సీటర్ ఆటోలను పట్టణ శివారులోనే నిలుపాలి
- నెహ్రూ రోడ్ (బొంగుల బజారు), మించనుబజార్ రూట్ లు వన్ వే





మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు నగరంలో ట్రాఫిక్ నిబంధనలు మరిత కఠినంగా అమలు చేస్తామని, ప్రతి ఒక్కరూ పాటించి సహకరించాలని కర్నూల్ ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దిన్ ప్రజలను కోరారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. వాహన చోదకులు తప్పినిసరిగా హెల్మెట్ ధరించాలని, లేని పక్షంలో జరిమానా విధిస్తామన్నారు. ప్రత్యేకించి సెవెన్ (7) సీటర్ ఆటోలు నడువు డ్రైవర్లు తమ ఆటోలను కర్నూలు పట్టణ శివారులోని నంద్యాల చెక్ పోస్ట్, గుత్తి పెట్రోల్ బంక్, బళ్లారి చౌరస్తా, ఎస్టీ జోసఫ్ కాలేజ్ ప్రాంతాల్లో నిలుపుకోవాలని సూచించారు. ఈ నిబంధనలు అతిక్రమించి కర్నూలు పట్టణంలోకి ప్రవేశిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా కర్నూలు ఓల్డ్ సిటీ రాధాకృష్ణ టాకీస్ నుండి నెహ్రూ రోడ్ (బొంగుల బజారు), మించనుబజార్ రూట్ లను ఒన్ వేగా చేస్తున్నామన్నారు. ప్రజలు మించను బజార్ రూట్ ద్వారా వెళ్లి తిరిగి నెహ్రూ రోడ్ (బొంగుల బజారు) రోడ్ లో రావాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ నియంత్రించేందకు ఒన్ వే చేశామని, ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

## దివంగత మాజీ ప్రధాని వాజ్ పేయీకి ఘన నివాళి



మనగళం, నంద్యాల : జిల్లా కేంద్రం నంద్యాలలోని బీజేపీ కార్యాలయంలో శనివారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయీ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారీ వాజ్ పేయీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు అభినందన

మనగళం, కర్నూలు సిటీ : జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులను అధ్యక్షుడు వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు మోసమియా అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణి, లక్ష్మి, ప్రణతి, అనిత, బాలుల విభాగంలో లోకేష్, ఆరిఫ్, మహమ్మద్ అలీ జార?ండ్లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో కార్యదర్శిలోకేష్, ఆర్గనైజర్ వేణుగోపాల్, ఉప కార్యదర్శి రేష్మ, టీచర్స్ భవాని, ప్రభావతి పాల్గొన్నారు.




# శ్రీ భ్రమరాంబ దేవికి బంగారు హారం సమర్పణ





మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 16.08.2025)న శ్రీ తుగ్గిలి నాగేంద్ర, హైదరాబాద్ వారు కుటుంబ సభ్యులతో కలిసి 100 గ్రాములతో తయారు చేయించిన బంగారు హారాన్ని (కాసులపేరు) దేవస్థానమునకు సమర్పించారు. అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచనమండపంలో దాతలు ఈ బంగారు హారాన్ని కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుకు అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో వేదపండితులు గంటి రాధకృష్ణమూర్తి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

అలుపెరుగని పోరాట యోధుడు

భారత దేశంలో సర్దార్ లుగా పేరొందిన ప్రముఖులలో ఒకరు సర్దార్ వల్లభభాయి పటేల్. మరొకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఒకరిది దేశస్థాయిలో, మరొకరిది రాష్ట్ర స్థాయిలో రాణించారు. సర్దార్ అంటే సేనాని. స్వాతంత్ర్యోద్యమ పోరాట వీరునిగా ఎన్నో ఉద్యమాలు నడిపిన కురువృద్ధుడు సర్దార్ గౌతు లచ్చన్న. జమీందారీ వర్గాల వ్యతిరేక పోరాట వీరునిగా ప్రజాహృదయాలలో లచ్చన్న స్థానం చెక్కు చెదరనిది. గౌతు లచ్చన్న (ఆగష్టు 16, 1909 – ఏప్రిల్ 19, 2006) సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు మద్దతు ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాటి ఉద్యమ నేత మర్రి చెన్నారెడ్డితో చేతులు కలిపారు. తెలంగాణా రాష్ట్ర అవసరాన్ని, ఔచిత్యాన్ని వివరిస్తూ పుస్తకం వ్రాశాడు. ఇందిరాగాంధి అత్యవసర పరిస్థితి విధించినప్పుడు వ్యతిరేకించి, స్వేచ్ఛ కోసం పోరాడారు. చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ, మసాని లతో కలిసి పనిచేశారు. తెలుగులో మంచి ఉపన్యాసకుడుగా, రాజాజి ఉపన్యాసాల అనువాదకుడిగా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగువర్గ పోరాట యోధుడు లచ్చన్న. సర్దార్ గౌతు లచ్చన్న. ఉత్తర కోస్తా కళింగసీమలో ఉద్దానం ప్రాంతాన (నాటి గంజాం జిల్లా) సోంపేట తాలూకాలో బారువా అనే గ్రామంలో 1909 ఆగష్టు 16 వ తేదీన ఒక సాధారణ బీద గౌడ కుటుంబములో గౌతు చిట్టయ్య, రాజమ్మ దంపతులకు జన్మించారు. బారువాలో గల ప్రాథమిక పాఠశాలలో 1916లో చేరి, పాఠశాలలో 8 వ తరగతి వరకు చదివి, ప్రక్కనే ఉన్న మందసా రాజావారి హైస్కూల్లో 9 వ తరగతిలో చేరి, పరీక్ష తప్పాడు. శ్రీకాకుళంలో ఉన్నత పాఠశాలలో చేర్పించగా, అక్కడ జగన్నాధం పంతులుగారి ఇంటిలో ఉండి చదువు సాగించారు. ఆ స్కూల్లో డ్రిల్ మాష్టారు నేమాని నరసింహమూర్తి శిక్షణలో జాతీయ భావాల్ని అలవర్చుకున్నారు. లచ్చన్నకు ఆనాటికి 21 సవంత్సరాలు. 1929–30 విద్యా సంవత్సరం మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపువిని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో దూకారు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపినిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఆ ఉద్యమాన్ని నడిపారు. విదేశీ వస్తు బహిష్కరణోద్యమంలో పాల్గొని అందరూ చూస్తుండగానే తన విలువైన దుస్తులను అగ్నికి అహుతి చేశారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొంటున్నప్పుడు లచ్చన్నను అరెస్టు చేసి టెక్కలి, నరసన్నపేట సబ్ జైళ్లల్లో నలభై రోజులు ఉంచారు. కోర్టు తీర్పు మేరకు మరో నెల రోజుల శిక్షను అతను బరంపురం జైల్లో అనుభవించవలసి వచ్చింది. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్నను రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. అంటరానితనం నిర్మూలన. అంటరానితనం మీద కత్తి ఝుళిపించాడు లచ్చన్న. అతను నడిపిన హరిజన సేవా సంఘాలు, చేపట్టిన హరిజన రక్షణ యాత్రలు ప్రజలను బాగా ప్రభావితం చేశాయి. బారువా గ్రామ వీధుల్లో యువజనులను వెంట వేసుకొని భజన గీతాలు పాడుతూ వెళుతుంటే గ్రామమంతా దద్దరిల్లుతున్నట్లు కనిపించేది. సవర్ణులలో ఆశ్చర్యం, హరిజనులలో ఆశలు రేకెత్తించేవి. రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల విద్యాభివృద్ధికి అతనెంతో కృషి చేశాడు. హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కలిగించారు. లచ్చన్న చేసిన ఆర్థిక సహాయంతో కుశాగ్రబుద్ధులైన ఎందరో హరిజన విద్యార్థులు ఉన్నత స్థానాల నలంకరించారు. ఆచార్య గోగినేని రంగాతో లచ్చన్న స్నేహం రాష్ట్ర రాజకీయాలలో ఒక నూతన శకాన్ని ఆరంభించింది. మహాత్మాగాంధీ, పండిట్ నెహ్రూ గురు శిష్య సంబంధం లాంటిదే రంగా– లచ్చన్నల సంబంధం. 1935లో రాష్ట్రంలో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ శాఖ ఏర్పడినప్పుడు దానికి అతను సభ్యుడుగా ఎన్నికయ్యాడు. ఆ రోజుల్లో రైతు సంఘాలు కాంగ్రెస్ పార్టీలోని అంగాలే. 1939లో త్రిపురలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్ మహాసభ, కిసాన్ సభలను ఆంధ్రలోని పలాసాలో జరపాలని తీర్మానించారు. రాహుల్ సాంకృత్యాయన్ ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈ సభలు జయప్రదం కావడానికి ప్రధానకారకుడు లచ్చన్నే. దీనితో ఆయన పేరూ, ఆయన కార్యదీక్ష దేశమంతటా తెలిసింది. లచ్చన్న అనేక కిసాన్ ఉద్యమాలు నడిపి ఆ రోజుల్లో జమీందార్ల పక్కల్లో బల్లెంగా తయరైనారు. 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నను ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టియిచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. 1947లో లచ్చన్న ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కు రాష్ట్ర శాఖ అధ్యక్షులయ్యారు. 1950లో ఆచార్య గోగినేని రంగా కృషి కార్ లోక్ పార్టీని స్థాపించినప్పుడు అందులో లచ్చన్న ప్రధాన పాత్ర పోషించాడు. 1953 అక్టోబరు 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం నుంచి ఆంధ్రులకు రావలసిన ఆస్తుల విభజనను పరిశీలించడానికై ఏర్పడిన ఆంధ్రసంఘంలో కాంగ్రెస్ నుంచి నీలం సంజీవరెడ్డి, ప్రజా పార్టీ నుంచి తెన్నేటి విశ్వనాథం, కృషి కార్ లోక్ పార్టీనుంచి లచ్చన్న సభ్యులు. ప్రకాశం పంతులు మంత్రివర్గంలో, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గం లోనూ, లచ్చన్న మంత్రిగా పనిచేశారు. 1961లో రాజాజీ ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్టీకి ఆంధ్రప్రదేశ్ శాఖకు సర్దార్ గౌతు లచ్చన్న అధ్యక్షుడు. 1978లో లచ్చన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అధికార ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నాడు. పబ్లిక్ అక్కౌంట్స్ ఛైర్మన్ గా ఆ రోజుల్లో పనిచేశారు. కొంతకాలం బహుజన పార్టీలో పనిచేసిన లచ్చన్న ఆ తరువాత అన్ని రాజకీయ పార్టీలతో తెగతెంపులు చేసుకుని, పార్టీలకు అతీతంగా బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ వచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న 2006 ఏప్రిల్ 19 న కన్నుమూశారు.

## ద్రోణాచలం సేవాసమితి ఆధ్వర్యంలో 118వ ఆత్మబంధు అంత్యక్రియ:



మన గళం, డోన్ : డోన్ రైల్వేటేషన్ 4వ ప్లాట్ఫామ్ నర్సాపురం – డోన్ ట్రైన్ లొ ఉన్న వ్యక్తిని చనిపోయినట్టుగా గుర్తించిన జిఆర్పి పోలీస్ వారు తన దగ్గర ఎటువంటి ఆధార్ కార్డు గాని తనకు సంబంధించిన గుర్తింపు పేపర్లు గాని లేనందువలన తను ఒక అనాధ యాచకుడు అని గుర్తించి రైల్వే జి ఆర్పీ పోలీసులు పోస్ట్ మార్టం నిర్వహించి అతని అంత్యక్రియలు చేయమని ద్రోణాచలం సేవాసమితి వారికి కోరగా చనిపోయిన వ్యక్తి ని హిందూ సాంప్రదాయ పద్ధతిలో హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి అయిన ఖర్చు మొత్తం వై.సి.పి నాయకులు మల్యాల శ్రీనివాస రెడ్డి భరించారు .ఈ పుణ్య కార్యక్రమములో ద్రోణాచలం సేవా సైనికులు.,గురుస్వామి తాహెర్ బాష, మరియు రైల్వే జి ఆర్పీ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి గారు ,తాహిర్ భాష గారు పాల్గొన్నారు .

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కోట్ల

మన గళండోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.25,61,419/- (ఇరవై ఐదు లక్షల అరవై ఒకటి వేల నాలుగు వందల పందొమ్మిది రూపాయలు) విలువైన చెక్కులు మరియు %లా.ా.జ% లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను స్వయంగా అందజేశారు. లబ్ధిదారులు ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత అవసరాల కోసం నిధులు పొందినట్టు తెలియజేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల అవసరాలను ప్రభుత్వ స్థాయిలో గుర్తించి, అవసరమైన సాయాన్ని అందించడం మా బాధ్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా బాధితులకు ఉపశమనం కలిగించేందుకు మా ప్రయత్నం కొనసాగుతుంది," అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి



– మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

మనగళం, బనగానపల్లె : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అంకితభావంతో కృషి చేయాలని రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. బనగానపల్లెలోని క్యాంప్ కార్యాలయంలో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన సహించమన్నారు. అధికారులపై ఎంతో నమ్మకం, ఆశతో ప్రజలు వస్తుంటారని, వారి సమస్యను పూర్తిగావిని పరిష్కారం చూపాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఉంటేబాధితులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది.




## కోట్ల విజయ భాస్కర్ రెడ్డి105వ జయంతి సందర్భంగా 105 మంది రక్తదానం చేశారు



మన గళండోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమం, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి గౌరవనీయులు కోట్ల విజయభాస్కర్ రెడ్డి గారి 105వ జయంతిను పురస్కరించుకొని ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మహానేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రజాసేవా స్ఫూర్తి తరతరాలకూ మార్గదర్శకంగా నిలుస్తుంది.ప్రజల పట్ల ఆయన చూపిన అంకితభావం ఎప్పటికీ చిరస్మరణీయమే. రక్తదానం ఒక మహత్తరమైన సేవ. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయుక్తం అవుతాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లు... మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మన గళం బనగానపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా ఓటు హక్కు ఉండీ కూడా ఓటు వినియోగించుకో లేని స్థితినీ ఒంటిమిట్ట, పులివెందుల ఓటర్లకు కల్పించారు అని బనగానపల్లె మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి శనివారం అన్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం.చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో గెలిచిన గెలుపు ఒక గెలుపేనా .పోలీస్ లను అడ్డుపెట్టుకొని కూటమి ప్రభుత్వం గెలిచింది అని విమర్శలు గుప్పించారు. వందలాది మంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి దొంగ ఓటు వేసిన వైనం కూటమి ప్రభుత్వంకే చెల్లింది. అన్నమయ్య జిల్లాకు చెందిన ఒక మంత్రి సమక్షంలో అనుచరులు ఒంటి మిట్ట ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఏజెంటు పై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఖాకీ బూట్లను పట్టుకున్న కూడా కనికరం చూపని వ్యవస్థ ఈ పోలీసు వ్యవస్థ అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడిన కూటమి ప్రభుత్వంపై చోద్యం చూస్తు వుంది ఎన్నికల కమిషన్. పులివెందుల,




ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో దౌర్జన్యాలకు పాల్పడిన ఏ ఒక్కరిని విడిచిపెట్టం. న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతాం. సంక్షేమ పథకాలను సంపూర్ణంగా అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం . కూటమి ప్రభుత్వంలో యూరియా అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు.రాష్ట్రంలో రైతాంగం యూరియా అందక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే తెలుగుదేశం పార్టీ సంబరాలు జరుపుకుంటుంది .అని కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు.

## ఎమ్మిగనూరులో బీజేపీ కార్యాలయం ప్రారంభం



మనగళం, ఎమ్మిగనూరు : కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరులో(నియోజకర్గ కేంద్రం) శనివారం బీజేపీ నూతన కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ప్రారంభించారు. నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కటింగ్ చేసి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీజీఏ దయాసాగర్, నాయకులు ఉసేనప్ప యాదవ్, సీనియర్ నాయకులు గురురాజ దేశాయ్ స్వామి , లలిత్ జైన్, బిఎల్ నారాయణ, నందవరం మండల అధ్యక్షులు రాజశేఖర్ స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మావోయిస్టు చిన్నన్న అంత్యక్రియలు

- ముగిసిన 30ఏళ్ల విప్లవ ఉద్యమ ప్రస్థానం
- అంత్యక్రియల్లో పాల్గొన్న విప్లవ సంఘాల నాయకులు





మనగళం, ఆత్మకూరు : చత్తీస్ గడ్ రాష్ట్రంలోని చౌకీ జిల్లా రాజ్ నంద్ గావ్ - కంగేర్ సరిహద్దుల్లో దండకారణ్యం మావోయిస్టు స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు, నంద్యాల జిల్లా వడ్లరామాపురం గ్రామానికి మావోయిస్టు సుగులూరు చిన్నన్న అలియాస్ విజయ్ ఈనెల 14న పోలీసు ఎన్ కౌంటర్ లో మృతి చెందాడు. ఈమేరకు చత్తీష్ గడ్ పోలీసులు మావోయిస్ట్ చిన్నన్న మృతదేహాన్ని ప్రత్యేక అంబులెన్స్ లో స్వగ్రామం వడ్లరామాపురం తరలించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం వడ్లరామాపురం గ్రామంలో మావోయిస్టు చిన్నన్న మృతదేహానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చిన్నన్న అంత్యక్రియల్లో విరసం, జనశక్తి తదితర విప్లవ సంఘాల నాయకులు, సానుభూతిపరులు, గ్రామస్తులు పాల్గొన్నారు. చిన్నన్న మృతదేహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. విప్లవసంఘాల నాయకులు చిన్నన్న పోరాటాలను గుర్తు చేశారు. విప్లవ ఉద్యమంలో నల్లమల నుంచి దండకారణ్యం వరకు మవోయిస్టు పార్టీలో వివిధ హోదాల్లో చేశారన్నారు. ఉద్యమ సేవలను స్మరించుకున్నారు. 30ఏళ్ల విప్లవ ఉద్యమ ప్రస్థానం ముగిసిందన్నారు. విప్లవ గీతాలతో ఘనంగా నివాళులు అర్పించారు.

# బీజేపీలో వందమంది చేరిక



మనగళం, ఎమ్మిగనూరు : బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని 14, 21, 23 వ వార్డులకు చెందిన దాదాపు వందమంది భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించారు. కర్నూలు జిల్లాలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా రామకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉసేనప్ప యాదవ్, సీనియర్ నాయకులు దేశాయ్ గురురాజ స్వామి గారు, లలిత్ జైన్ గారు, బిఎల్ నారాయణ గారు, నందవరం మండలం అధ్యక్షులు రాజశేఖర్ స్వామి , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో శాస్త్రోక్తంగా గోపూజ



మనగళం శ్రీశైలం : కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (16.08.2025) ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీగోకులంలో గోపూజను నిర్వహించింది. ప్రతినిత్యం ఆలయంలో ప్రాతకాల సమయంలో నిత్యసేవగా గోపూజ నిర్వహించబడుతున్నప్పటికీ, కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ రోజు నిత్యసేవతో పాటు విశేషంగా గోపూజ జరిపించబడింది. శాస్త్రోక్తంగా జరుపబడిన ఈ గోపూజలో ముందుగా ఆలయప్రాంగణంలోని శ్రీ గోకులములో గోవులకు, గోవత్సాలకు (ఆవుదూడలకు) పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ విశేష కార్యక్రమములో ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు, వేదపండితులు పూజాసంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పములో సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, అతివృష్టి, అనావృష్టి నివారించబడాలని, పాడిపంటలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అగ్నిప్రమాదాలు, వాహనప్రమాదాలు మొదలైనవి నిరోధించబడాలని, అందరికి శ్రేయస్సు కలగాలని చెప్పబడింది. ఆ తరువాత పూజాదికాలు నిర్విఘ్నంగా జరిగేందుకుగాను ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసూక్తంతోనూ, గో అష్టోత్తరమంత్రంతోనూ, గోవులకు షోడశ ఉపచారాలతో పూజాదికాలు జరిపించబడ్డాయి. చివరగా గోవులకు నివేదన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించబడ్డాయి. తరువాత దేవస్థాన గో సంరక్షణశాలలో కూడా శ్రీకృష్ణుని పూజ, గో పూజ జరిపించబడ్డాయి. మన వేదసంస్కృతిలో గోవుకు ఎంతో విశేషస్థానం ఉంది. మన వేదాలు ఉపనిషత్తులు, శాస్త్రాలు, పురాణాలు మొదలైనవన్నీ కూడా గోపూజ ఫలితాన్ని విశేషంగా పేర్కొన్నాయి. గోవు సకల దేవతలకు ఆవాస స్థానం కావడం చేత గోవును పూజించడం వలన దేవతలందరినీ పూజించిన ఫలితం లభిస్తుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా గోపూజను ఆచరించడం వలన లోకం సుభిక్షంగా ఉంటుందని, శాస్త్రాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా జగన్మాత లలితాపరమేశ్వరి గోవురూపంలో భూమిపై సంచరిస్తుందని చెప్పబడుతోంది. కాగా తాను చేసిన ప్రతిపనిలోనూ వైశిష్ట్యాన్ని బోధించిన శ్రీ కృష్ణపరమాత్మ ఆవుల మంద అధికంగా ఉన్న కారణంగా గోకులంగా పేరొందిన వ్రేపల్లెలో పెరిగి గోవులను కాసి, గోపాలునిగా పేరుగాంచి, గోవుయొక్క అనంత మహిమను లోకానికి తెలియజేశాడు. ఈ కారణంగానే గోకులాష్టమి రోజున గోవును పూజించడం సంప్రదాయం అయింది.



ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావుదంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాల ఏర్పాట్లకై సన్నాహక సమావేశం

- సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2 వరకు దసరా మహోత్సవాలు
- ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు

మనగళం శ్రీశైలం : అమ్మవారికి నవదుర్గా అలంకరణలు విజయదశమిరోజున శమీపూజ, ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 2 తేదీ వరకు దసరా మహోత్సవాలు జరుగనున్నాయి. ఈ మహోత్సవ నిర్వహణకు సంబంధించి చేయాల్సిన ఆయా ఏర్పాట్లను గురించి చర్చించేందుకు ఈ రోజు (16.08.2025) కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, వేదపండితులు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, శాఖాధిపతులు, ఆయా విభాగాల పర్యవేక్షకులు తదితర సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సమావేశములో ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు జరిపించాల్సిన ఆయా కైంకర్యాలు, శ్రీస్వామిఅమ్మవార్లకు వాహనసేవలు, శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తికి నవదుర్గ అలంకరణలు, నిజరూపాలంకరణ, రాజరాజేశ్వరి అలంకరణ, విజయదశమిరోజున శమీపూజ, తెప్పోత్సవం, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, క్యూలైన్ల క్రమబద్ధీకరణ, దర్శనం ఏర్పాట్లు, భక్తులకు అన్నప్రసాదవితరణ, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు మొదలైన అంశాలను కూలంకుషంగా చర్చించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విభాగాలు కూడా పరస్పర సమన్వయంతో ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టడంలో అన్ని విభాగాలు కూడా ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఉత్సవరోజులలో శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరిపించాలని వైదిక సిబ్బందికి సూచించారు. అదేవిధంగా వైదిక కార్యక్రమాల నిర్వహణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని కూడా ఆదేశించారు. ఉత్సవాల నిర్వహణలో భాగంగా సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించాలని పరిపాలనావిభాగాన్ని ఆదేశించారు. భక్తులు ఆయా ఉత్సవ విశేషాలను వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా తగిన విధంగా విద్యుద్దీపాలంకరణ చేయాలని ఎలక్ట్రికల్ విభాగాన్ని ఆదేశించారు. అలాగే సంప్రదాయపద్ధతిలో ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేయాలని ఉద్యానవన విభాగాన్ని ఆదేశించారు. రద్దీరోజులలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మరియు వాహనాల పార్కింగు సంబంధించి తగు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని భద్రతావిభాగాన్ని ఆదేశించారు. ఈ విషయములో స్థానిక పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలను పొందాలని కూడా సూచించారు. ఉత్సవాలలో భక్తులు రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉందని చెబుతూ, పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని పారిశుద్ధ్య



విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజాశౌచాలయాలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కూడా కార్యనిర్వహణాధికారి వారు ఆదేశించడం జరిగింది. వీచీ భక్తులరద్దీకనుగుణంగా మధ్యాహ్నవేళలో అన్నప్రసాదాల వితరణకు (అన్నదానానికి), రాత్రివేళలో అల్పాహారానికి తగు ఏర్పాట్లు చేయాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా క్యూకాంప్లెక్స్లో దర్శనాలకు వేచివుండే భక్తులకు నిరంతరం మంచినీరు, అల్పాహారాలను అందజేస్తుండాలని అన్నప్రసాదవితరణ మరియు క్యూకాంప్లెక్స్ విభాగాలను ఆదేశించారు. ఉత్సవాలలో ఆయా ఉత్సవాల విశేషాలు భక్తులకు తెలిసేవిధంగా ఆయా ప్రదేశాలలో తగినన్ని సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ మరియు శ్రీశైలప్రభ విభాగాన్ని ఆదేశించారు. అదేవిధంగా ప్రసార మాధ్యమాలలో తగు ప్రచారాన్ని కూడా కల్పించాలన్నారు. ఉత్సవాల విశేషాలను భక్తులకు తెలిసేవిధంగా ముందుగానే తగు ప్రచారం కల్పించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో కూడా ఉత్సవాల సంబంధి విశేషాలను భక్తులకు తెలియజేస్తుండాలని ప్రచారవిభాగాన్ని ఆదేశించారు. ఉత్సవాల సమయంలో నిత్యకళావేదికపై ప్రవచనాలు, హరికథ, వాయిద్యసంగీతం, సంప్రదాయ నృత్యం, మొదలైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ప్రజాసంబంధాల అధికారిని ఆదేశించారు. అదేవిధంగా శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో నాదస్వరంతోపాటు కోలాటం, చెక్కభజన, నందికోలుసేవ, డోలువాయిద్యాలు మొదలైన జానపద కళారూపాల ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయాలని కూడా ప్రజాసంబంధాల విభాగాన్ని ఆదేశించారు.



# భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీశైలం





మనగళం శ్రీశైలం : శ్రీశైలంటెంపుల్: శ్రీశైల మహాక్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. వరస మూడు రోజులు శుక్ర శని ఆది మూడు రోజులు వరుస సెలవులు రావడంతో స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తు లు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న దర్శనానికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లికార్జునస్వామివారి దర్శనానికి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. మూడు విడతలుగా పలువురు భక్తులు టికెట్లు పొంది స్వామివారి దర్శనం నిర్వహించు కున్నారు. భక్తుల శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. భక్తుల రద్దీతో క్షేత్ర పురవీధులన్ని




కిటకిటలాడాయి. దానికి తోడు ఈ దినమున శ్రీకృష్ణ జన్మాష్టమి కావడంతో భక్తులు శ్రీశైల క్షేత్రం యందు బారులు తీరారు.

# ఘనంగా అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

మనగళం, ఎమ్మిగనూరు : బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మిగనూరు పట్టణం బీజేపీ నూతన కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి చిత్రపటానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మ్మిగనూరు పట్టణంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ఆరోగ్యంగా ఉండాలంటే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి!



మన గళం, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. ఇటువంటి పరిస్థితిలో ఉదయాన్నే మంచిగా ప్రారంభించడం రోజంతా సెట్ చేయడంలో సహాయపడుతుంది. మీ శరీరాన్ని పూర్తిగా శక్తితో ఉంచుతుంది. ఇదే సమయంలో నేటి చెడు జీవనశైలి కారణంగా చాలా మంది ప్రజలు తమ జీవితంలో చెడు అలవాట్లను అలవర్చుకుంటారు. దాని కారణంగా వారు అనారోగ్యానికి గురవుతారు. సరైన మోతాదులో నీరు త్రాగడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం.. ఆహారంలో కొన్ని ఆరోగ్యకరమైన పానీయాలను చేర్చుకోవడం వంటి గుడ్ మార్నింగ్ అలవాట్లను కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇటువంటి పరిస్థితిలో ఆరోగ్యంగా ఉండటానికి ఈ రోజు నుండి కొన్ని చెడు అలవాట్లను వదిలేయాలి. ఇలా చేస్తే చాలా కాలం పాటు యవ్వనంగా, ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కాఫీ లేదా ఏదైనా రకమైన కెఫిన్ తాగడం వల్ల శరీరంలో కార్టిసాల్ స్థాయి పెరుగుతుంది, ఇది ఒత్తిడి కారణంగా వృద్ధాప్యం, కొల్లాజెన్ విచ్ఛిన్నానికి దారితీస్తుంది. ఇది డీహైడ్రేషన్, ఎసిడిటీని కలిగిస్తుంది. చర్మ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మీరు జూఎ స్థాయిలను సమతుల్యం చేయడానికి, ఆర్ద్రీకరణను పెంచడానికి వెచ్చని నీరు, నిమ్మకాయతో మీ రోజును ప్రారంభించవచ్చు. కొన్నిసార్లు ప్రజలు బిజీ రొటీన్ కారణంగా అల్పాహారం దాటవేస్తారు. అయితే అల్పాహారం మానేయడం వల్ల చర్మంపై, మొత్తం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయి. జీవక్రియను పెంచడానికి.. రాత్రిపూట ఉపవాసం తర్వాత శరీరానికి అవసరమైన పోషకాలను అందించడానికి అల్పాహారం ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది. కొల్లాజెన్‌ను పెంచడానికి, చర్మం కుంగిపోకుండా నిరోధించడానికి మీరు నట్స్, బెర్రీలు, గుడ్లు వంటి ప్రోటీన్-రిచ్.. యాంటీ-ఆక్సిడెంట్ రిచ్ ఫుడ్స్ తీసుకోవచ్చు. ఉదయం నిద్రలేచిన వెంటనే నీళ్లు తాగడం అలవాటు చేసుకోండి. నిద్రలేవగానే నీళ్లు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి, చర్మంపై చెడు ప్రభావం చూపి, జీవక్రియ మందగించి శరీరంలో టాక్సిన్స్ స్థాయి పెరుగుతుంది. నీరు శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది. టాక్సిన్స్‌ను బయటకు పంపడంలో సహాయపడుతుంది. దీని కారణంగా చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. మీ శరీరం చాలా కాలం పాటు వ్యాధులకు దూరంగా ఉంటుంది.

# నారింజ రోజూ ఒకటి తింటే దివ్యౌషధం అంట..



మన గళం, రోజుకు ఒక ఆపిల్ తినడం వల్ల వైద్యుడికి దూరంగా ఉండొచ్చని వైద్య నిపుణులు ఎప్పుడూ చెబుతుంటారు.. ఆపిల్ ఒక్కటే కాదు.. ప్రతిరోజూ ఒక నారింజ పండు తినడం చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఆరెంజ్ తినడం ద్వారా.. మీరు చాలా వరకు ఒత్తిడి లేకుండా ఉంటారని.. మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొంటున్నారు. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ జరిపిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. ప్రతిరోజూ ఒక నారింజ పండు తినడం వల్ల ఒక వ్యక్తిలో డిప్రెషన్ 20 శాతం తగ్గుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూల్ - మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ పరిశోధకులు తెలిపారు. మైక్రోబయోమ్‌లో ప్రచురితమైన పరిశోధన ప్రకారం.. మీరు ప్రతిరోజూ ఒక నారింజ పండు తింటే, నిరాశ ప్రమాదం తగ్గుతుందని పేర్కొంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ - మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ శాస్త్రవేత్త డాక్టర్ రాజ్ మెహతా నేతృత్వంలో జరిగిన ఈ అధ్యయనంలో, సిట్రస్ పండ్లు పేగులో కనిపించే బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయని.. మానసిక స్థితిని మెరుగుపరిచే రెండు మెదడు రసాయనాల ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయని కనుగొన్నారు. సిట్రస్ పండ్లలో సెరోటోనిన్, డోపమైన్ కనిపిస్తాయి. ఇది నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది. పరిశోధకులు 100,000 కంటే ఎక్కువ మంది మహిళలను అధ్యయనం చేశారు. నారింజ వంటి సిట్రస్ పండ్లు తినడం వల్ల నిరాశ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు కనుగొన్నాయి. ఎందుకంటే సిట్రస్ పండ్లు ఫేకాలిబాక్టీరియం ప్రస్నిట్జి బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. ఇది మానవ ప్రేగులలో కనిపించే ఒక రకమైన మంచి బ్యాక్టీరియా. ఇది న్యూరోట్రాన్స్మిటర్లు సెరోటోనిన్ మరియు డోపమైన్ లను పెంచుతుంది.. నిరాశను తగ్గించడంలో సహాయపడుతుంది.. మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ రాజ్ మెహతా మాట్లాడుతూ.. నారింజలో లభించే పోషకాలు.. ప్రేగులకు మంచివి.. ఇది మానసిక స్థితిని బాగా ఉంచుతుందని అన్నారు. మీరు మీ ఆహారంలో సిట్రస్ పండ్లను చేర్చుకుంటే, మీరు ఖచ్చితంగా నిరాశ ప్రమాదాన్ని తగ్గించవచ్చు. సిట్రస్ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచడం, ఆరోగ్యకరమైన గుండెను నిర్వహించడం, జీర్ణవ్యవస్థను మెరుగుపరచడం వంటి అనేక లక్షణాలను కలిగి ఉన్నాయని డాక్టర్ రాజ్ మెహతా అన్నారు. సిట్రస్ పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. వీటిని రెగ్యులర్‌గా తినాలని సూచించారు.

# తగ్గుతున్న బంగారం ధరలు..



మన గళం, బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి.. ఇటీవల బంగారం ధర పది గ్రాములు ఏకంగా లక్షా 3 వేలు దాటింది.. వెండి కూడా అదే బాటలో కొనసాగుతోంది. వాస్తవానికి బంగారం, వెండి ధరలలో నిరంతరం మార్పు ఉంటుంది. కొన్నిసార్లు పెరుగుతూ, మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతూ ఉంటాయి.. గత నాలుగు రోజుల క్రితం రికార్డు స్థాయిలో పెరిగిన బంగారం ధర.. తగ్గుతూ వస్తోంది.. ఆగస్టు 16 శనివారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం ధర స్వల్పంగా తగ్గగా.. వెండి ధర స్వల్పంగా పెరిగింది. దేశియంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.10 మేర ధర తగ్గి.. రూ.1,01,230 గా ఉంది.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 మేర ధర తగ్గి.. రూ.92,790 కి చేరుకుంది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,16,200లుగా ఉంది. అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,01,230 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,790 ఉంది. కిలో వెండి ధర రూ.1,26,200 గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1,01,230, 22 క్యారెట్ల ధర రూ.92,790 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,26,200 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,380, 22 క్యారెట్ల ధర రూ.92,940 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,16,200 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,230, 22 క్యారెట్ల ధర రూ.93,790 ఉంది. వెండి ధర కిలో రూ.1,16,200 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,01,230 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,790 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,26,200 ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,01,230, 22 క్యారెట్ల ధర రూ.92,790 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,16,200 ఉంది.

# పొట్ట సమస్యలు తగ్గాలి అంటే!



మన గళం,: ప్రస్తుత రోజుల్లో చాలామంది కడుపుకి సంబందించిన చాలారకాల సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. మలబద్ధకం,అజీర్ణం, కడుపులో మంట కడుపు నొప్పి వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఇలా పొట్టకు సంబంధించిన సమస్యలతో బాధపడేవారు ఇప్పుడు చెప్పబోయే చిట్కాను పాటించాలని చెబుతున్నారు. ఇంతకీ ఆ చిట్కా ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ప్రస్తుతం ఎక్కువ మంది మలబద్ధక సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. మలం విసర్జించేటప్పుడు నొప్పితో పాటు కొన్నిసార్లు రక్తం కూడా వస్తూ ఉంటుంది. మలబద్ధక సమస్య ఉన్నవారికి ఫ్రీగా మోషన్ అవ్వదు. మల విసర్జన చాలా కష్టంగా ఉంటుందట. ఈ సమస్యతో బాధపడేవారు వారానికి ఒకటి రెండు సార్లు మాత్రమే మల విసర్జనకి వెళ్తారు. అలా వెళ్ళినప్పుడు ప్రత్యక్ష నరకం చూస్తూ ఉంటారు. గంటలకొద్దీ బాత్రూంలో ఉంటారు. అయితే మలబద్ధకం సమస్యలు అధిగమించడానికి చాలామంది మార్కెట్లో దొరికే రకరకాల మెడిసిన్స్ ఉపయోగిస్తూ ఉంటారు. మరి ఆ మల బద్ధకం సమస్య నుంచి బయట పడాలంటే ఏమి చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పాలను నెయ్యితో కలిపి తీసుకోవడం వల్ల మల బద్ధకాన్ని తగ్గించుకోవచ్చుట. పాలు, నెయ్యి కలిపి తాగడం వల్ల జీర్ణ వ్యవస్థను మెరుగు పర్చుడమే కాకుండా పేగుల కదలిక మెరుగుపడుతుందట. సరైన సమయంలో ఈ మిశ్రమాన్ని తాగితే మంచి ఫలితాలు ఉంటాయట. ?మలబద్ధకానికి చెక్ పెట్టడం కోసం ముందుగా ఒక గ్లాస్ పాలు తీసుకుని బాగా మరగించాలని చెబుతున్నారు. ఆ తర్వాత కాస్త చల్చార్చి గోరు వెచ్చగా ఉన్నప్పుడు ఒక స్పూన్ స్వచ్ఛమైన నెయ్యిని పాలలో కలపాలి. బాగా కలిపి గోరు వెచ్చగా ఉన్నప్పుడే నెమ్మదిగా తాగాలి. ఇలా చేయడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గిపోతుందట. అంతేకాకుండా పొట్టలో పేరుకుపోయిన చెడు అంతా బయటకు వచ్చేస్తుందట. పాలు, నెయ్యి కలయిక జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది. పాలలో కాల్షియం, మెగ్నీషియం ఉంటాయి. ఇవి పేగుల పనితీరును మెరుగుపరుస్తాయట. నెయ్యిలో ఉండే కొవ్వు ఆమ్లాలు ప్రేగుల కదలికను పెంచుతాయట. ఇది మలాన్ని సులభంగా తొలగించడంలో సహాయపడుతుందట. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మరిన్ని ప్రయోజనాలు లభిస్తాయట. నెయ్యి సహజ కందెనగా పనిచేస్తుందట. పేగు లోపల మలం వెళ్ళడానికి వీలు కల్పిస్తుందట. దీంతో మలబద్ధక సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందట. పేగులలో వాపు, చికాకు లేదా గ్యాస్ సమస్య ఉంటే , పాలు, నెయ్యి మిశ్రమం బెస్ట్ ఆప్షన్. ఈ మిశ్రమం తాగడం వల్ల పేగు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. నెయ్యిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి పేగు మంటను తగ్గిస్తాయి. పాలు జీర్ణసమస్యలకు చెక్ పెడతాయి. ఈ కలయిక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. పేగుల్ని ఆరోగ్యంగా ఉంచుతుందట. ఈ మిశ్రమాన్ని ఉదయం లేదా రాత్రి పడుకునే ముందు తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందట. నిద్రపోయే ముందు దీన్ని తాగడం వల్ల, రాత్రంతా శరీరంలో పనిచేస్తుందట. అలాగే పేగులకు ఉపశమనం కలిగిస్తుందట. మరుసటి రోజు మలవిసర్జన సమయంలో ఎటువంటి ఇబ్బంది ఉండదట.

# ఐపీవోకి ఆర్ఎస్బీ రిటైల్..




మన గళం, హైదరాబాద్, : ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది. ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది. సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది. దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

# విజయ్ దేవరకొండతో రొమాంటిక్ పిక్

మన గళం, సినిమా టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్నా మధ్య ఉన్న బంధం గురించి చాలా కాలంగా పుకార్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ జంట ఎప్పుడూ తమ వ్యక్తిగత జీవితంపై స్పష్టత ఇవ్వకుండా, నచ్చినట్లు తిరుగుతూ మీడియాలో హాట్ టాపిక్ అవుతున్నారు. ఆగస్టు 15న రష్మిక షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ మాత్రం వీరి మధ్య ఉన్న కెమిస్ట్రీని తారా స్థాయికి తీసుకెళ్లింది. రష్మిక తన సోషల్ మీడియా ఖాతాలో విజయ్ దేవరకొండతో కలిసి దిగిన పలు ఫొటోలు షేర్ చేసింది. వీటిలో ఓ ఫోటో మాత్రం రొమాంటిక్ కోణాన్ని ఆవిష్కరిస్తుంది.

ఈ పిక్ సడెన్‌గా చూసిన వారంతా వీళ్లిద్దరూ తమ రిలేషన్‌షిప్‌ను ప్రకటించేశారా? అనే సందేహంలో పడ్డారు. అయితే వాస్తవం ఏంటంటే, ఈ పిక్స్ 2018లో విడుదలైన 'గీత గోవిందం' సినిమా షూటింగ్ టైమ్‌లో తీసిన ఫొటోలే. ఈ మూవీకి ఏడేళ్లు పూర్తైన సందర్భంలో రష్మిక ఈ మధుర జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంది. ఆమె తన పోస్ట్‌లో "ఈ ఫొటోలు నా దగ్గర ఇప్పటికీ ఉన్నాయన్న విషయాన్ని నమ్మలేకపోతున్నాను. 'గీత గోవిందం' నా జీవితంలో చాలా ప్రత్యేకమైన సినిమా. 7 సంవత్సరాలు ఎలా గడిచాయో అర్థం కావట్లేదు," అంటూ భావోద్వేగంతో రాసింది.

ఈ ఫొటోలు చూస్తూ నెటిజన్లు మాత్రం మరో కోణంలో కామెంట్లు పెడుతున్నారు. "విజయ్-రష్మిక లవ్ ఇందులో స్పష్టంగా కనిపిస్తోంది", "మీ పెళ్లి కోసం ఎదురు చూస్తున్నాం", "ఫస్ట్ ఫోటో చూసే షాక్ అయ్యా" వంటి కామెంట్లు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. మరోవైపు 'గీత గోవిందం' అభిమానులు మాత్రం ఈ జంటను మళ్లీ స్క్రీన్‌పై చూడాలంటూ కోరుతున్నారు. గీత గోవిందం తర్వాత డియర్ కామ్రేడ్ అనే చిత్రంలో ఈ ఇద్దరు కలిసి నటించారు. గీత గోవిందం పెద్ద హిట్ కాగా, డియర్ కామ్రేడ్ మాత్రం అంతగా అలరించలేకపోయింది.



# ఏంటీ బ్యూటీ డల్‌గా ఉన్నావు.. ఆలోచనలో పడిపోయిన భాగ్యశ్రీ బొర్సే!




మన గళం, సినిమా అందాల ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బొర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ యూత్‌లో మాత్రం మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య ఎవరినోట విన్నా ఈ అమ్మడు పేరే వినిపిస్తుంది. అంతలా తన అందంతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. భాగ్య శ్రీ బొర్సే మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ మూవీలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీంతో ఆ మూవీ రిలీజైనప్పటి నుంచి ఈ బ్యూటీ యూత్ లేటెస్ట్ క్రష్ అయిపోయింది. ఇక మూవీ విడుదలై అభిమానులను నిరాశ పరిచినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో ఈ బ్యూటీ వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇక ఈ మధ్య విజయ్ దేవరకొండ సరసన, కింగ్ డమ్ మూవీలో కనిపించి మెప్పించింది. కానీ ఈ మూవీలో ఈ బ్యూటీరోల్ అంతగా లేకపోవడంతో ఈఅమ్మడుకు ఇది అంతగా కలిసిరాలేదనే చెప్పాలి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ ఎప్పుడూ తన ఫొటోస్ షేర్ చేస్తూ కుర్రకారును మాయ చేస్తుంటుంది. ఈ క్రమంలోనే ఈ అమ్మడు తాజాగా, చాలా డల్‌గా, ఏదో ఆలోచిస్తున్నట్లు కూర్చున్న ఫొటోస్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. అందులో ఈ అమ్మడును చూసిన వారందరూ షాక్ అవుతున్నారు. దీంతో ఏంటీ బ్యూటీ చాలా డల్ అయ్యావు.. ఏం ఆలోచిస్తున్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరీ మీరు కూడా ఈ ఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# అమ్మాయిలు అదుర్స్



మన గళం, బ్రిస్బేన్: ఆస్ట్రేలియా పర్యటనలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. టీ20 సిరీస్‌లో నిరాశపరిచిన రాధా యాదవ్ సారథ్యంలోని భారత 'ఏ' జట్టు.. వన్డేల్లో మాత్రం మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 ఆధిక్యంతో నిలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. బ్రిస్బేన్ వేదికగా ఆస్ట్రేలియా 'ఏ'తో జరిగిన రెండో వన్డేలో భారత అమ్మాయిలు.. 2 వికెట్ల తేడాతో ఉత్కంఠ విజయాన్ని అందుకున్నారు. ఆసీస్ నిర్దేశించిన 266 పరుగుల ఛేదనను యువ భారత్.. 49.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి పూర్తిచేసింది. తొలి వన్డేలోనూ మెరిసిన ఓపెనర్ యస్తికా భాటియా (66) మరోసారి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడగా రాధా యాదవ్ (60) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కింది. ఆఖర్లో తనూజా కన్వర్ (50) అర్ధ శతకంతో మెరవగా ప్రేమా రావత్ (32౨) అద్భుతంగా పోరాడి భారత్‌కు విజయాన్ని అందించారు. 193 పరుగులకే 7 కీలక వికెట్లు కోల్పోయిన దశలో.. తనూజా, రావత్ జోడీ 8వ వికెట్‌కు 68 పరుగులు జోడించి గెలుపును ఖాయం చేసింది. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్.. నిర్ణీత ఓవర్లలో 265/9 రన్స్ చేసింది. అలిస్సా హీలి (91) తృటిలో శతకం కోల్పోగా కిమ్ గార్త్ (41) రాణించింది. భారత బౌలర్లలో మిన్ను మణి (3/46), సైమా ఠాకూర్ (2/30) ఆతిథ్య జట్టు బ్యాటర్లను కట్టడిచేశారు.

# 'రామాయణం'లో నా పాత్ర చాలా అల్లరిగా ఉంటుంది : సన్నీడియోల్




మన గళం, సినిమా ,బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ'. దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు ఉత్సాహంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

# ఆసియా కప్‌నకు ముందే తుఫాన్... ఇన్నింగ్స్‌తో చెలరేగిన టీమిండియా బ్యాడ్ లక్ ప్లేయర్..

మన గళం, 2025 ఆసియా కప్‌నకు ముందు భారత క్రికెట్ జట్టుకు శుభవార్త. చాలా కాలంగా గాయం, ఫామ్ సమస్యలను ఎదుర్కొంటున్న వికెట్ కీపర్-బ్యాట్స్‌మాన్ సంజు శాంసన్, అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి తన ఫిట్ నెస్‌ను నిరూపించుకున్నాడు. ఆగస్టు 15, శుక్రవారం జరిగిన ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో, సంజు శాంసన్ వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన ఫామ్‌ను చూపించడమే కాకుండా, సెలెక్టర్లకు కీలక సందేశాన్ని కూడా ఇచ్చాడు. అతని హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ చర్చనీయాంశంగా మారింది. శాంసన్ ఇన్నింగ్స్ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఎగ్జిబిషన్ మ్యాచ్ హైలైట్స్..

నిజానికి, ఈ ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను కేరళ క్రికెట్ అసోసియేషన్ నిర్వహించింది. ఇది ప్రెసిడెంట్స్ ఎలెవన్ వర్సెస్ సెక్రటరీస్ ఎలెవన్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ ఆగస్టు 15న గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో జరిగింది. ఇది 20 ఫార్మాట్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో, సెక్రటరీస్ ఎలెవన్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకుంది. సెక్రటరీస్ ఎలెవన్‌కు సంజు శాంసన్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. అదే సమయంలో, ప్రెసిడెంట్స్ ఎలెవన్ కెప్టెన్సీని సచిన్ బేబీకి అప్పగించారు.

ఆ మాజీ ప్లేయర్ కారణంగా రాజస్థాన్ ను వీడనున్న శాంసన్

ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రెసిడెంట్స్ ఎలెవన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. రోహన్ ఎస్ కున్నుమల్ జట్టు తరపున 60 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్ లో సెక్రటరీస్ ఎలెవన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసి మ్యాచ్ ను ఒక వికెట్ తేడాతో గెలుచుకుంది. ఈ ఇన్నింగ్స్ లో సంజు శాంసన్ కాకుండా, సెక్రటరీస్ ఎలెవన్ తరపున విష్ణు వినోద్ 69 పరుగులు చేశాడు.

సంజు శాంసన్ హాఫ్ సెంచరీ..



సంజు శాంసన్ జట్టుకు తుఫాను ప్రారంభం అందించాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శాంసన్ జట్టు ఇన్నింగ్స్‌ను చక్కగా నడిపించాడు. 36 బంతుల్లో 54 పరుగులు చేసే బాధ్యతను స్వీకరించి దూకుడుగా ఇన్నింగ్స్ ఆడాడు. క్రీజులో ఉన్నంత సేపు వికెట్లు పడుతూనే ఉన్నాయి. కానీ ఒక ఎండ్‌ను నిలబెట్టుకున్నాడు. చివరి ఓవర్లలో మ్యాచ్ ఉత్కంఠభరితమైన మలుపు తిరిగింది. 8 బంతుల్లో 13 పరుగులు అవసరమైనప్పుడు, శాంసన్ ఔటయ్యాడు. అయితే, చివరికి, బాసిల్ తంపి సిక్స్ కొట్టడంతో జట్టుకు ఒక వికెట్ తేడాతో విజయం లభించింది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310